ఒర్రుడే తప్ప ఓదార్పు ఏది?

- అడిగితే అదరగొట్టుడు.. ప్రశ్నిస్తే పగబట్టుడు
- అబద్ధాలతో పబ్బం గడుపుడు తప్ప ఒక్క హామీనైనా నెరవేర్చినవా రేవంత్‌రెడ్డీ?
- రాష్ట్రంలో శాంతి లేదు.. భద్రత లేదు
- కేసీఆర్ పాలనలో 25 వేల కేసులు ఉంటే రేవంత్ పాలనలో 35 వేలు
- రుణమాఫీ కాలేదని నిరూపిస్త.. ముక్కు నేలకు రాస్తవా?
- మాజీ మంత్రి హరీశ్ మండిపాటు

వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను పరిశీలించిన తర్వాత మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో మాజీ మంత్రి దయాకర్‌రావు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం, పెద్ది, నన్నపునేని, శంకర్‌నాయక్ తదితరులు

మెదక్, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ)/ హనుమకొండ/ వరంగల్ చౌరస్తా : రేవంత్ పాలనలో ఒర్రుడే తప్ప ఏవర్గానికీ ఓదార్పు లేదని, అడిగిన వాళ్లను అదరగొట్టుడు.. ప్రశ్నిస్తే పగబట్టుడు.. అబద్ధాలతో పబ్బంగడుపుడే రేవంత్‌రెడ్డి తీరు అని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తనని నాడు రేవంత్‌రెడ్డి చెప్పిండనీ, ఏడాది గడిచినా ఆయనకు చాయ్ తాగే సమయం దొరకడం లేదని ఎద్దేవాచేశారు. మెదక్, హనుమకొండలో సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సోమవారం ఆయన సంఘీభావం తెలిపారు.

అంతకు ముందు మెదక్ చర్చి వందేళ్ల ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన, వరంగల్‌లో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పురోగతిని పరిశీలించారు. హనుమకొండ ఏకశిలా పార్కు వద్ద ఉద్యోగుల దీక్షా శిబిరంలో హరీశ్ చాయ్ తాగి నిరసన తెలుపుతూ 'చాయ్ తాగడం పూర్తయింది. మరి సమస్యల పరిష్కారం ఏది' అని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి ఎద్దేవాచేశారు.

ఏకశిలా పార్కు ఎదుట 2023 సెప్టెంబర్ 13న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాటను రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇదే స్థలంలో రేవంత్ చెప్పిన మాట ఏడాది దాటినా నీటి మూటగానే మిగిలిపోయిందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెతో విద్యార్థులు రోడ్డుపై పడ్డారని, ఉద్యోగులను కనీసం పిలిచి మాట్లాడే సోయి లేదా అని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. ఉద్యోగులు హైదరాబాద్‌లో నిరసన తెలిపితే అరెస్ట్ చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని గుర్తుచేశారు. ఉద్యోగుల సమస్యపై అసెంబ్లీలో నిలదీశామని, శాసన మండలిలో పిటిషన్ కూడా ఇచ్చామని, సమస్యలు పరిష్కారమయ్యే దాకా బీఆర్ఎస్ వెన్నంటి ఉంటుందని హామీఇచ్చారు. రేవంత్‌రెడ్డి మాట మీద నిలబడితే వ్యక్తే అయితే సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్‌కు పేరొస్తుందనే..

పేదల వైద్యంపై కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదని హరీశ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. రూ.1100 కోట్లతో వరంగల్ సెంట్రల్ జైల్ స్థలంలో చేపట్టిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను పరిశీలించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ పనుల్లో పురోగతి కనిపించడం లేదని తెలిపారు. వరంగల్ నగరానికి తలమానికంగా ఇక్కడ కేసీఆర్ హయాంలో హెల్త్ సిటీ నిర్మాణం చేపట్టారని, పేదల ఆరోగ్యాన్ని కాపాడాలనే చిత్తశుద్ధితో హైదరాబాద్ నగరానికి నాలుగు వైపులా 2 వేల పడకల సామర్థ్యం కలిగిన హాస్పిటళ్ల నిర్మాణంతో పాటు వరంగల్ అభివృద్ధికి చిహ్నంగా నిలిచేలా సింగిల్ టవర్ హాస్పిటల్ నిర్మాణానికి పూనుకున్నామని వివరించారు. 150 పడకలతో ఎమర్జెన్సీ వైద్యసేవలు, 2 వేల పడకల సామర్థ్యం, 33 ఆపరేషన్ థియేటర్లు, 14 అంతస్థుల్లో వైద్య సేవలు, మిగిలిన పది అంతస్థుల్లో పరిపాలనా విభాగం, పీజీ వైద్యులకు వసతి, ల్యాబ్‌లు, లైబ్రరీలు, బ్లడ్ బ్యాంకు ఇలా సకల సౌకర్యాలతో నిర్మాణం చేపట్టామని గుర్తుచేశారు. ముందుగా 16.50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కట్టాలని అనుకున్నా.. కేసీఆర్ సూచనలతో సుమారు 20 లక్షల 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణానికి పెంచామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే దాదాపు 84శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఇది పూర్తయితే కేసీఆర్‌కు పేరు వస్తుందన్న కుట్రతోనే మిగిలిన పనులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని మండిపడ్డారు. 2023 అక్టోబర్ 23న హాస్పిటల్‌ను సందర్శించిన సమయంలో పనుల్లో వేగం పెంచి 2024 జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పూర్తి చేసి ప్రారంభించాలని నిర్ణయించినట్టు తెలిపారు. కాంగ్రెస్ వచ్చి 14 నెలలు గడిచినా మిగిలిన 16 శాతం పనులను కూడా పూర్తి చేయలేకపోయిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. హాస్పిటల్‌ను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తేకుండా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

> రుణమాఫీ అంతా అయిపోందంటున్న రేవంత్‌రెడ్డీ.. నేను చాలెంజ్ చేస్తున్న. గన్‌మెన్లను వదిలేసి ఏ ఊరికైనా పోదాం పా.. 25వ తారీఖున ఏ ఊరికి పోయేందుకైనా నేను సిద్ధం. వందశాతం రుణమాఫీ పూర్తికాలేదని నిరూపిస్త.. నువ్వు ముక్కు నేలకు రాస్తవా? ఏడుపాయల అమ్మవారి మీద ఒట్టు పెట్టి మాట తప్పినవ్. మెదక్ చర్చి మీద ఒట్టుపెట్టి మాట తప్పినవ్. ఇప్పుడు ఏం ముఖం పెట్టుకొని సిగ్గులేకుండా మెదక్‌కు వస్తున్నావ్?
>
> -హరీశ్‌రావు

నమ్మి ఓటేసిన ప్రజలకు గాడిద గుడ్డు మిగిలింది

'బీఆర్ఎస్ పదేండ్లలో 4 లక్షల 17 వేల కోట్ల అప్పుచేస్తే, రేవంత్ ఒక్క ఏడాదిలోనే లక్షా 27 వేల కోట్ల అప్పు చేసిండు. బడా కాంట్రాక్టర్ల దగ్గర పర్సంటేజీలు తీసుకొని బిల్లులిచ్చిండు. ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేయలేదు. ఒక్క పథకం ఇచ్చింది లేదు. ఉన్న పథకాలను కూడా బంద్ చేసినవ్. నిన్ను నమ్మి ఓటేసిన ప్రజలకు గాడిద గుడ్డే మిగిలింది' అని హరీశ్ ఎద్దేవాచేశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ ఎకరాకు వానకాలం రూ. 7500, యాసంగి రూ.7500 కలిపి రూ.15 వేల చొప్పున రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'కాంగ్రెస్ వస్తే రైతుబంధు బంద్ అవుతదని కేసీఆర్ ముందే చెప్పిండు. అప్పుడేమో అట్ల బందు పెట్ట.. రైతుబంధు ఇస్త.. నేనేమన్న దివాణా గాన్నా అన్నడు. ఇవాళ ఎవరు దివాణా గాడో మీరే చెప్పాలె' అంటూ దుయ్యబట్టారు. 'దమ్ముంటే గన్‌మెన్లను వదిలేసి 25న ఏ ఊరికైనా పోదాం.. వందశాతం రుణమాఫీ కాలేదని నిరూపిస్త.. నువ్వు ముక్కు నేలకు రాస్తవా రేవంత్' అని సవాల్ చేశారు. ఏడుపాయల అమ్మవారి మీద, మెదక్ చర్చి మీద, జహంగీర్ పీర్ దర్గామీద కూడా ఒట్టుపెట్టి రుణమాఫీపై రేవంత్‌రెడ్డి మాట తప్పారని, ఇప్పటికైనా ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు.

రైతు ఆత్మహత్యలు కలిచివేస్తున్నయ్

'పంట రుణమాఫీపై బ్యాంకర్ల మీటింగులో రూ.49 వేల కోట్లన్నడు. బడ్జెట్లో రూ.26 వేల కోట్లన్నడు. చివరకు 17 వేల కోట్లు అని చెప్పి 12 వేల కోట్లే ఇచ్చిండు. మహబూబ్‌నగర్‌లో 2,750 కోట్ల రుణమాఫీ చేసిన అన్నడు. ఏదీ ఇంకా వేయలే కదా? రూ.2 లక్షల పైన అప్పున్నోళ్లు జల్ది కట్టుర్రి అన్నడు. రైతులు అవి కడితిరి. ఈ మిత్తి, ఆ మిత్తి ఏమై పోవాలె? పొద్దున పేపర్ చూస్తే అప్పుల బాధతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నరు. ఆ వార్త కలిచివేసింది. మెదక్ జిల్లాలో కూడా ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నడు. రేవంత్ పాలనలో నాలుగైదు వందల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నరు. కాంగ్రెస్ వచ్చినంక రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది' అని హరీశ్ ఆవేదన వ్యక్తంచేశారు.

నీ సోదరుడిని ఎందుకు అరెస్ట్ చేయరు?

'నటుడు అల్లు అర్జున్‌ను అరెస్టు చేసినవు సరే.. కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్యకు కారణమైన నీ సోదరుడు తిరుపతి రెడ్డిని కూడా అరెస్టు చేయాలికదా? ఎందుకు అరెస్ట్ చేయించడం లేదు? చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టమైందా? 54 మంది హాస్టల్ విద్యార్థులు మరణిస్తే పట్టించుకోవడం లేదు. ఇదేనా ప్రజాపాలనా? లగచర్ల రైతులకు బేడీలు వేస్తే ప్రజాపాలనా?' అని హరీశ్ నిలదీశారు. మెదక్‌లో జరిగిన కార్యక్రమాలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్లు భట్టి జగపతి, ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెళ్ల మల్లికార్జున్‌గౌడ్, వరంగల్‌లో జరిగిన కార్యక్రమాల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, శంకర్‌నాయక్, మాజీ చైర్మన్లు వెంకటేశ్వర్లు, మర్రి యాదవరెడ్డి పాల్గొన్నారు.

తొక్కుకుంటూ వచ్చినోళ్లు నిలబడలేరు

కార్యకర్తలు, నాయకులను తొక్కుకుంటూ వచ్చిన నాయకుడు నిలదొక్కుకోలేడని హరీశ్ విమర్శించారు. తరాల నుంచి కాంగ్రెస్‌లో ఉన్న నాయకులను తొక్కుకుంటూ వచ్చిన రేవంత్ రెడ్డి, తెలంగాణ పేదల సంక్షేమాన్ని సైతం తొక్కేస్తున్నాడని నిప్పులుచెరిగారు. ప్రజాసంక్షేమాన్ని మరచి కాంగ్రెస్ ప్రభుత్వం కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నదని దెప్పిపొడిచారు.

ఏ వర్గానికైనా ఓదార్పు ఉన్నదా?

'రేవంత్ పాలనలో ఏవర్గానికీ ఓదార్పు లేదు.. సమగ్ర శిక్ష ఉద్యోగులే కాకుండా ఏవర్గం వారు ఆందోళన చేసినా వారికి నచ్చచెప్పిండా? హామీలు తీరుస్తమని ఓదార్చిండా' అని హరీశ్ నిలదీశారు. మెదక్ బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చిన తర్వాత క్రైస్తవులకు ఇచ్చే గిఫ్టులను కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిందని మండిపడ్డారు. క్రిస్మస్ పండుగను అధికారికంగా జరిపిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, తొలిరాష్ట్రం తెలంగాణ అని గుర్తుచేశారు. బాక్సింగ్ డేను కూడా సెలవు దినంగా ప్రకటించి, క్రిస్మస్‌కు రెండు సెలవు దినాలిచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. 'రేవంత్‌రెడ్డి వచ్చిన తర్వాత బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా బంద్ హోగయా, క్రిస్మస్ కా బీ తోఫా బంద్ హోగయా' అని ఎద్దేవా చేశారు.

ఏడాదిలో 41శాతం పెరిగిన క్రైం రేట్

రాష్ట్రంలో ఎవరికీ శాంతి లేదని, భద్రత లేదని హరీశ్‌రావు వాపోయారు. పోలీసులు తమ పని తాము చేయలేక రాష్ట్రంలో క్రైమ్ రేట్ విపరీతంగా పెరిగిందని, రికవరీ రేటు తగ్గిందని చెప్పారు. 'ఎంతసేపూ ప్రతిపక్షాల మీద, వారి అణచివేత మీద, అక్రమ కేసుల మీద, మా మీద నిఘా పెట్టడం మీదనే నీ పాలన నడుస్తున్నది. ఏం జరిగింది నీ పాలనలో అంటే.. నిన్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఏడాది శాంతిభద్రతల రిపోర్ట్ ఇచ్చిండు. కేసీఆర్ పాలనకంటే, రేవంత్ పాలనలో ఏడాదిలో 41 శాతం క్రైమ్ రేటు పెరిగింది. నువ్వు మంచిగ పనిచేసినవా? లేదా? అనడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలదా?' అని నిలదీశారు. బీఆర్ఎస్ పాలనలో ఏడాదిలో 25 వేల కేసులు నమోదైతే రేవంత్ పాలనలో ఏడాదిలోనే 35 వేల కేసులు నమోదయ్యాయని, అంటే 10 వేల కేసులు ఒక్క హైదరాబాద్ నగరంలోనే పెరిగాయని ఆందోళన వ్యక్తంచేశారు. మర్డర్లు, రేపులు, చైన్ స్నాచింగులు, రాబరీలు, దొంగతనాలు, ల్యాండ్ కేసులు విపరీతంగా పెరిగాయని వాపోయారు.

> హోం మినిస్టరువు నువ్వే.. ముఖ్యమంత్రివి నువ్వే.. నీ పాలనలో 10 వేల కేసులు పెరిగిన యంటే ఏమనుకోవాలె? ముఖ్యమంత్రిగా నువ్వు ఫెయిల్.. హోం మినిస్టరుగా నువ్వు ఫెయిల్.. లా అండ్ ఆర్డర్ నిర్వహణలో నువ్వు ఫెయిల్.. రాష్ట్రంలో నీ ఏడాది పాలనలో 9 మతకలహాల ఘటనలు జరిగినయ్. రాష్ట్రంలో శాంతి లేదు, పౌరులకు భద్రత లేదు.
>
> -హరీశ్‌రావు

> వరంగల్ నగరానికి తలమానికంగా కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మాణం చేపట్టిండ్రు. రూ.1100 కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం మొదలు పెట్టి దాదాపు 84శాతం పనులు పూర్తిచేసిండ్రు. నిర్మాణం పూర్తయితే బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు పేరొస్తుందన్న కుట్రతోనే 14 నెలలు గడిచినా మిగిలిన 16 శాతం పనులను కూడా రేవంత్ సర్కార్ పూర్తిచేయలేదు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం.
>
> -హరీశ్‌రావు

RELIANCE GENERAL INSURANCE

RELIANCE GENERAL INSURANCE COMPANY LIMITED

CIN: U66603MH2000PLC128300

Registered & Corporate Office: 6th Floor, Oberoi Commerz, International Business Park, Oberoi Garden City, Off. Western Express Highway, Goregaon (E), Mumbai - 400063

E-mail: rgicl.compsec@relianceada.com | **Website:** www.reliancegeneral.co.in

Tel: 022 4173 2000 | **Fax:** 022 4173 2158

IN THE SUPREME COURT OF INDIA EXTRA-ORDINARY APPELLATE JURISDICTION

SPECIAL LEAVE PETITION (CIVIL) No. 8158 OF 2024 WITH PRAYER FOR INTERIM RELIEF

RELIANCE GENERAL INSURANCE CO. LTD. ... Petitioner(s)/Appellant(s)

VERSUS

P. BASU AND ANOTHER ... Respondent(s)

To,

1. P. BASU, S/O LATE BALYA, R/O HOUSE NO. 1-1-256/8/1, CHIKKADPALLY, HYDERABAD, — **PID: 257172/2024 FOR R[I] IN SLP(C) NO.8158/2024 (SEC XII-A)**

2. R. NAGIREDDY, S/O RANGAREDDY, R/O HOUSE NO. 5-112/1, RANGAPUR (V), KOTHUR (M), MAHABOOBNAAR DISTRICT, HYDERABAD. — **PID: 257173/2024 FOR R[2] IN SLP(C) NO.8158/2024 (SEC XII-A)**

WHEREAS the Petition for Special Leave to Appeal with prayer for interim relief above mentioned (copy enclosed) filed in the Registry by **Ms. PRERNA MEHTA**, Advocate on behalf of the Petitioner(s) above named was listed for hearing before this Court on **22nd March, 2024**, when the Court was pleased to pass the following order:-

"Delay condoned.

Issue notice, returnable in six weeks."

AND WHEREAS, the matter above-mentioned was listed before **Ld. Registrar's Court** on **12th November, 2024**, When the following order was passed:-

"Ld. Counsel for the petitioner has filed application seeking substituted service in respect of respondent nos. 1 and 2. Same is allowed. Affidavit with proof of publication be filed within four weeks of such publication. List again on 01.04.2025."

NOW, THEREFORE, TAKE NOTICE that the above petition with prayer for interim relief will be posted for hearing before this Court in due course and you may enter appearance before this Court either in person or through an advocate

on record of this Court duly appointed by you in that behalf within 30 days from the date of service of notice. You may thereafter show cause to the Court on the day that may subsequently be specified as to why delay in filing SLP delay in filing SLP be not condoned and Special Leave Petition and interim relief as prayed be not granted and the resultant appeal be not allowed.

Take Further Notice that the prayer for interim relief after notice will also be listed before the Court in due course.

You may file your affidavit in opposition to the petition as provided under Rule 14(1) of Order XXI, S.C.R.2013 within 30 days from the date of receipt of notice or not later than 2 weeks before the date appointed for hearing, whichever be earlier, but shall do so only by setting out the grounds

in opposition to the questions of law or grounds set out in the SLPs and may produce such pleadings and documents filed before the Court/Tribunal against whose order the SLP is

filed and shall also set out the grounds for not granting interim order or for vacating interim order if already granted.

TAKE FURTHER NOTICE that if you fail to enter appearance as aforesaid, no further notice shall be given to you even after the grant of special leave for hearing of the resultant appeal and the matter above mentioned shall be disposed of in

your absence.

Dated : **18th November, 2024**

Sd/-

ASSISTANT REGISTRAR

Important Notice

LEGAL AID

(1) Legal Services of an advocate is provided by the Supreme Court Legal Services Committee and the Supreme Court Middle Income Group Legal Aid Society to eligible litigants.

For further information, please contact the Secretary, Supreme Court Legal Services Committee or the Member Secretary, Supreme Court Middle Income Group Legal Aid Society, 107-108, Lawyers' Chambers, R.K. Jain Block - Near Post Office, Supreme Court Compound, Tilak Marg, New Delhi-110001 (Tel Nos. 011-23116353, 23116354

(Additional Building Complex) and 011-23381257 (Front Office)

MEDIATION

(2) The facility of amicable settlement of disputes by trained mediators in cases pending in the Supreme Court is now available in the Supreme Court.

For further information, please contact the Coordinator, Supreme Court Mediation Centre, 109, Lawyers' Chambers, R.K. Jain Block - Near Post Office, Supreme Court Compound, Tilak Marg, New Delhi-110001

(Tel No. 011-23071432)

విలేకరులతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్. చిత్రంలో పల్లెరవి, రాంచందర్‌నాయక్

గీతకార్మికులపై అక్రమ కేసులు

- కల్తీకల్లు పేరిట ఎక్సైజ్ దాడులు
- పేదలను వేధిస్తున్న అధికారులు
- ఏడాదైనా నెరవేరని హామీలు
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, డిసెంబర్ 23 (నమస్తేతెలంగాణ): కల్తీ కల్లు పేరుతో ప్రభుత్వం గీత కార్మికులపై అక్రమ కేసులు బనాయిస్తున్నదని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు యథేచ్ఛగా కొనసాగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నది ధ్వజమెత్తారు. సోమవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నాయకులు పల్లె రవికుమార్, రాంచందర్‌నాయక్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్తీ పాలు, నూనెలతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న అక్రమార్కులను వదిలి వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న గౌడ్‌లను వేధిస్తున్నట్టు ఆవేదన వ్యక్తంచేశారు. గీత కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న కల్లు దుకాణాల మూసివేతకు ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ఏడాది పూర్తయినా గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు.

గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పెంచుతామని మొండిచెయ్యి చూపిందని, వైన్‌షాపుల కేటాయింపులో రిజర్వేషన్లు పెంచుతామన్న హామీకి అతీగతీలేదని విమర్శించారు. ట్యాంక్ బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామని, జనగామ జిల్లాకు ఆయన పేరు పెడతామని ఇచ్చిన మాటలు మరిచిందని మండిపడ్డారు. గీత కార్మికుల రక్షణకు కేసీఆర్ హయాంలో తయారు చేయించిన సేఫ్టీ మోకులను పంచి తమ ఘనతగా చెప్పుకోవడం సీఎం రేవంత్‌రెడ్డికే చెల్లిందని ఎద్దేవాచేశారు. త్వరలోనే లక్షమంది గౌడకులస్తులతో భారీ బహిరంగ సభ నిర్వహించి కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు.

క్రిస్మస్ సెలవులివ్వండి

గురుకుల విద్యార్థులు, తల్లిదండ్రుల డిమాండ్

హైదరాబాద్, డిసెంబర్23 (నమస్తే తెలంగాణ): ప్రతి సంవత్సరం ఇచ్చిన విధంగానే ఈ ఏడాది కూడా 3 రోజులు క్రిస్మస్ సెలవులివ్వాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీకి చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఏడాది సెలవులను ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని సొసైటీలో ప్రతి సంవత్సరం 24,25,26న సెలవులు ఇచ్చేవారు. ఈ ఏడాది ఇప్పటివరకు ఆదేశాలు జారీ చేయలేదు. విద్యార్థులను ఇళ్లకు పంపకపోవడంతో ఉపాధ్యాయులతో తల్లిదండ్రులు వాగ్వాదానికి దిగుతున్నారు. తమకు అతిపెద్ద పండుగ క్రిస్మస్ అని, దానికి కూడా విద్యార్థులను పంపకపోతే ఎలా అని మండిపడుతున్నారు.

మేడిగడ్డపై ప్రైవేట్ పిటిషన్‌ను కొట్టేయండి

- మేజిస్ట్రేట్ కోర్టు తీర్పుపై రివ్యూ చట్టవిరుద్ధం
- సెషన్స్ కోర్టు నోటీసులను రద్దు చేయండి
- హైకోర్టులో కేసీఆర్, హరీశ్ క్వాష్ పిటిషన్

హైదరాబాద్, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన వ్యవహారంలో తమను ప్రతివాదులుగా చేరుస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో దాఖలైన ప్రైవేట్ పిటిషన్‌ను కొట్టివేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులోను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌కు విచారణార్హత లేదని ప్రైవేట్ వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపే అధికారం సెషన్స్ జడ్జికి లేదని క్వాష్ పిటిషన్‌లో పేర్కొన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంపై సమగ్ర దర్యాప్తు జరిపేలా పోలీసులకు ఆదేశాలు జారీ చేయాలంటూ భూపాలపల్లికి చెందిన నాగవెల్లి రాజలింగమూర్తి నిరుడు నవంబర్ 7న దాఖలు చేసిన ప్రైవేట్ పిటిషన్‌ను ఈ ఏడాది జనవరి 12న భూపాలపల్లి ప్రధాన మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు కొట్టివేసింది. ఆ పిటిషన్‌లో రాజలింగమూర్తి లేవనెత్తిన అంశాలు తమ పరిధిలోకి రాబోవని తీర్పులో పేర్కొన్నది. దీనిపై రామలింగమూర్తి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టును ఆశ్రయించడంతో విచారణ చేపట్టిన ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి.. జూలై 10న కేసీఆర్, హరీశ్‌రావుతోపాటు నాటి స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ హరిరామ్, చీఫ్ ఇంజినీర్ శ్రీధర్, మేఘా నిర్మాణ సంస్థ అధినేత కృష్ణారెడ్డి, ఎల్ అండ్‌టీ సంస్థకు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులు చట్టవిరుద్ధమని, మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పును సవాలు చేస్తూ దాఖలైన రివ్యూ పిటిషన్‌పై విచారణ జరిపే అధికారం సెషన్స్ కోర్టుకు లేదని కేసీఆర్, హరీశ్‌రావు తమ క్వాష్ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై మంగళవారం హైకోర్టు విచారణ జరుపనున్నది.

సింగరేణిలో సత్తా చాటిన టీబీజీకేఎస్

క్రెడిట్ సొసైటీ డైరెక్టర్‌గా వేముల శైలేష్‌కిరణ్

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 23 : సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్‌షాప్‌లో సోమవారం నిర్వహించిన క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో టీబీజీకేఎస్ అభ్యర్థి వేముల శైలేష్‌కిరణ్ సొసైటీ డైరెక్టర్‌గా ఘన విజయం సాధించారు. మొత్తం 59 ఓట్లకు.. 49 ఓట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచి గులాబీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, విజయ్‌కుమార్, కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్ ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంబురాలు చేసుకున్నారు.

22 ఏండ్లుగా లాభాల్లో సింగరేణి

వ్యాపార రంగంలో దూసుకెళ్తున్నాం

సింగరేణి డే వేడుకల్లో సీఎండీ బలరాం

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 23 : బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో సరిపెట్టుకోకుండా వ్యాపార రంగంలో కూడా దూసుకుపోతూ ఆర్థికంగా నిలదొక్కుకునేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు సింగరేణి సీఎండీ బలరాం అన్నారు. సింగరేణి డే సందర్భంగా సోమవారం ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని కేంద్ర కార్యాలయం నుంచి ప్రకాశం స్టేడియం వరకు 2కే రన్ నిర్వహించారు. అనంతరం సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించి స్టాళ్లను ప్రారంభించారు. రాత్రి ప్రకాశం స్టేడియంలో జరిగిన వేడుకల్లో సీఎండీ బలరాం మాట్లాడారు. నష్టాల్లో కూరుకుపోయిన సింగరేణి సంస్థను కార్మికులు, అధికారులు సమష్టి కృషితో 22 ఏండ్లుగా లాభాల బాటలో నడిపిస్తున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని నెలకొల్పడంతోపాటు మరో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. త్వరలోనే లోయర్ మానేరు రిజర్వాయర్, మల్లన్నసాగర్ రిజర్వాయర్లపై ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, సింగరేణిలోనే కాకుండా ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో కూడా సింగరేణి ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు.

సాధారణ టూత్ పేస్టు
Pepsodent 12HR GERMI CHECK
పుచ్చు పంటి సమస్యలకు "గుడ్‌బై" చెప్పండి!
Pepsodent లో ఉన్న జెర్మీచెక్ ఫార్ములా బ్రష్ చేసి